RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

దిన పత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 223

బుధవారం, జూలై 29, 2026, పేజీలు - 4 వెల : 2/-

**బ్రతుకు..!**

ఎవరైనా నిన్ను చూసి
నీలా ఉండాలి అనుకునేలా
బతకాలి కానీ..
నీలా మాత్రం ఉండకూడదు
అనుకునేలా బతకకూడదు...!!

# విద్యార్థులకు గుడ్‌న్యూస్..

## ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపు

**- సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన**



హైదరాబాద్, జులై 28:తెలంగాణ విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఇకపై అదే విద్యా సంవత్సరంలో పూర్తిగా చెల్లిస్తామని ప్రకటించారు. ప్రతి ఏడాది రూ.2,200--2,400 కోట్ల నిధులను ముందుగానే కేటాయిస్తామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.8 వేల కోట్ల బకాయిలు మిగిల్చి ఏదని ఆరోపించారు. అక్రమాలకు పాల్పడిన విద్యాసంస్థలపై విచారణ కొనసాగుతోందన్నారు. ఫీజు బకాయిలపై విమర్శలు చేస్తున్న బీజేపీ నేతలు ముందుగా ఆంధ్రప్రదేశ్‌లోని పెండింగ్ చెల్లింపులపై స్పందించాలని సీఎం సూచించారు.తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల్లో ఇకపై జాప్యం ఉండదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి విద్యా సంవత్సరానికి సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను అదే ఏడాదిలో పూర్తిగా చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని వెల్లడించారు. ఇందుకోసం ప్రతి ఏడాది అవసరమయ్యే రూ.2,200 నుంచి రూ.2,400 కోట్ల వరకు నిధులను ముందుగానే బ్యాంకు ఖాతాల్లో జమ చేసి.. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి చెప్పారు.ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన రూ.8 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయని ఆరోపించారు. ఆ బకాయిలే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక భారంగా మారాయని అన్నారు. అయినప్పటికీ అర్హులైన విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను చెల్లిస్తూ సమస్యను పరిష్కరించే దిశగా ప్రభుత్వం తెలిపారు.

# హైడ్రాపై వెనక్కి తగ్గేదేలే..

## హైకోర్టు ఆదేశాలపై సీఎం రేవంత్ రెడ్డి రియాక్షన్



హైదరాబాద్, జులై 28:హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై హైకోర్టు చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో సీఎం రేవంత్ రె డ్డి స్పందించారు. హైడ్రా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అతిపెద్ద సంస్కరణ అని.. చెరవులు, ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం ఈ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. కబ్జాదారులు కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. హైకోర్టు తీర్పును పూర్తిగా అధ్యయనం చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని, అవసరమైతే చట్టపరంగా అప్పీల్‌కు కూడా వెళ్తామని తెలిపారు.హైడ్రా కమిషనర్ పదవి నుంచి ఏవీ రంగనాథ్‌ను తొలగించి.. ఐజీ స్థాయి అధికారిని నియమించాలంటూ తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి హైకోర్టు జారీ చేసిన ఆదేశాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలిసారి స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అతిపెద్ద పాలనా సంస్కరణ హైడ్రా అని పేర్కొన్న రేవంత్ రెడ్డి.. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ వ్యవస్థను వెనక్కి తగ్గించబోమని స్పష్టం చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. హైకోర్టు తీర్పును పూర్తిగా అధ్యయనం చేసి తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.రాష్ట్రంలో చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ భూములను రక్షించడమే హైడ్రా ప్రధాన లక్ష్యమని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు.

## పరీక్షల సంస్కరణ బిల్లుకు

# మద్దతు ఇస్తాం

**: కేటీఆర్**



న్యూఢిల్లీ, జులై 28: మంచి ఉద్దేశంతో పరీక్షల సంస్కరణల బిల్లు తీసుకొస్తే బీఆర్ఎస్ మద్దతు ఇచ్చి స్వాగతిస్తుందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. మంగళ వారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. కొత్త బిల్లులు తీసుకురావడానికి ముందు గత తప్పుల నుంచి ఏమి నేర్చుకుందో ప్రజలకు చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో ఐదుసార్లు పేపర్ లీక్‌లు జరిగాయని.. అందులో ధర్మేంద్ర ప్రధాన్ విద్యాశాఖ మంత్రిగా మూడుసార్లు జరిగాయని వివరించారు. ప్రస్తుతం దేశానికి జవాబుదారీతనం పారదర్శకతదీర్ఘకాలిక సంస్కరణలు అవసరమని పేర్కొన్నారు.డా. కె. రాధాకృష్ణన్ కమిటీ సిఫార్సుల అమలు ఏమైందో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అలాగే నందన్ నీలేకని కమిటీ ఏర్పాటును స్వాగతిస్తున్నామని చెప్పుకొచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఇప్పటికే పార్లమెంట్ ఆమోదించింది.. అయితే దానిని డీలిమిటేషన్‌తో ముడిపెట్టి రాజకీయ గందరగోళం సృష్టించారని విమర్శించారు.

# హైడ్రాపై బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయి

**: మంత్రి శ్రీధర్ బాబు**



హైదరాబాద్, జులై 28: హైడ్రాపై బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయని, హైడ్రాపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని, రాజకీయ ప్రయోజనాల కోసమే వ్యతిరేక ప్రచారం జరుగుతోందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న సంస్థ హైడ్రా అని, అందుకే సాధారణ ప్రజలు దీనిని స్వాగతిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హైడ్రాకు మద్దతుగా ప్రజలు స్వచ్ఛందంగా ర్యాలీలు నిర్వహించడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వ చర్యలకు ప్రజల నుంచి వస్తున్న మద్దతును చూసి కొందరు రాజకీయ పార్టీలు అసహనం వ్యక్తం చేస్తున్నాయని విమర్శించారు. హైడ్రాను అడ్డుకునేందుకు రాజకీయ ప్రయోజనాల కోసమే కొందరు కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి హైడ్రాపై కుట్రలు చేస్తున్నాయన్నారు.కోర్టు వ్యవస్థపై ప్రభుత్వానికి పూర్తి గౌరవం ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. హైడ్రాకు సంబంధించిన పూర్తి తీర్పు ఇంకా వెలువడలేదని, తుది తీర్పు వచ్చిన తర్వాత ప్రభుత్వం చట్టపరంగా ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రభుత్వం తరఫున చెప్పాల్సిన అన్ని అంశాలనూ కోర్టు ముందే వివరిస్తామని, న్యాయ ప్రక్రియను పూర్తిగా గౌరవిస్తామని చెప్పారు. అయితే కోర్టు తీర్పు పూర్తిగా రాకముందే కొన్ని రాజకీయ పార్టీలు, ముఖ్యంగా బీఆర్ఎస్ సోషల్ మీడియా వేదికల ద్వారా తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. వాస్తవాలు బయటకు వచ్చే వరకూ ప్రజలు పుకార్లను నమ్మవద్దని, అధికారిక సమాచారం ఆధారంగానే స్పందించాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.నీట్ పరీక్ష అనేది కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అంశమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. విద్యార్థుల నిరసనలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం వారి ఆకాంక్షలకు చెంపపెట్టులాంటిదని విమర్శించారు. ప్రధాని నివాసం ముందు రాహుల్ గాంధీ చేపట్టిన నిరసనతో ఈ ఉద్యమం మరింత ఉధృతమైందని చెప్పారు. కాంగ్రెస్ చేపట్టిన ఉద్యమాల వల్లే దేశవ్యాప్తంగా నిరసనలు విస్తరించాయని పేర్కొన్నారు. ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకుల్లో 90 శాతం మంది జెన్-జీ యువతేనని శ్రీధర్‌బాబు తెలిపారు. యువత ఆలోచనలకు అనుగుణంగా పనిచేసే నాయకత్వం సీఎం రేవంత్ రెడ్డిదని కొనియాడారు. జెన్-జీతో పోటీ పడే ఆలోచనా విధానం ఆయనకు ఉందన్నారు. రాష్ట్రంలో ఎవరు మంత్రులు కావాలన్నది కాంగ్రెస్ అధిష్ఠానం (ఏఐసీసీ) నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు.

# ‘వాళ్లు ఉగ్రవాదులా..?’..

## విద్యార్థులపట్ల కేంద్రం తీరుపై ప్రియాంకాగాంధీ ఫైర్



న్యూఢిల్లీ, జులై 28: యాంటీ-పేపర్ లీక్ బిల్లు పై లోక్‌సభ జరుగుతున్న చర్చలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆందోళనకారులపై పెల్లెట్ గన్స్ వినియోగించడాన్ని, లాఠీఛార్జి చేయడాన్ని ఆమె తప్పుబట్టారు. ఆయుధాలు ప్రయోగించడానికి వారేమైనా ఉగ్రవాదులా..? అని ప్రశ్నించారు.
విద్యార్థుల మీద పోలీసుల దౌర్జన్యంపై ప్రధాని నరేంద్ర మోదీ.. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ యువత తమ ప్రజాస్వామ్య హక్కులను శాంతియుతంగా వినియోగించుకుంటుండగా.. వారిపై దాడి చేయడం సరైన చర్య కాదన్నారు. విద్యార్థుల నిరసనను ఆయుధాలతో అణచివేయాలని పోలీసులకు ఎవరు ఆదేశాలు ఇచ్చారని ఆమె ప్రశ్నించారు. పేపర్ లీక్‌ల కారణంగా బలవన్మరణానికి పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పిల్లల్ని కోల్పోయిన తల్లిదండ్రుల బాధ ఎవరు తీరుస్తారని ప్రశ్నించారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి

# అత్యంత నీచమైన వ్యక్తి

**: రాహుల్ గాంధీ**



న్యూఢిల్లీ, జులై 28: కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ప్రహ్లాద్ జోషీ అత్యంత నీచమైన ప్రవర్తన కలిగిన వ్యక్తి అంటూ రాహుల్ మండిపడ్డారు. రేపిస్ట్‌లను ఆయన రక్షిస్తు న్నారని ఆరోపించారు. మంగళవారం పార్లమెంట్ బయట రాహుల్ గాంధీ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.రాహుల్ మాట్లాడుతూ.. ‘యువత విద్యావ్యవస్థపై నిరసనలు తెలుపుతోంది. చాలా మంది అమ్మాయిలు ఆందోళనలు చేస్తున్నారు. పోలీసులు వారిపై లాఠీ ఛార్జ్ చేశారు. అంతటితో ఆగకుండా.. రేపిస్ట్‌లను సమర్థించే ఓ వ్యక్తిని బీజేపీ విద్యాశాఖ మంత్రిని చేసింది. ఆయన అత్యంత నీచమైన వ్యక్తి. రేపిస్ట్‌లకు రక్షణ కావాలని చెప్పే వ్యక్తి కంటే మించిన నీచమైన వ్యక్తి మరొకరు ఉండరు. అలాంటి వ్యక్తి భారతదేశ విద్యాశాఖ మంత్రిగా ఉన్నారు’ అని వ్యాఖ్యానించారు.

## నాలుగు కంపెనీలపై నిషేధం


# విధించిన అమెరికా..




అమెరికా: అమెరికాలో ఉద్యోగం చేయాలనేది వేలాది మంది భారతీయ ఐటీ నిపుణుల కల. అందుకోసం హెచ్-1బీ వీసా కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తుంటారు. అయితే, విదేశీ ఉద్యోగులను నియమించుకునే క్రమంలో నిబంధనలను ఉల్లంఘించిన నాలుగు సంస్థలపై అమెరికా కార్మిక శాఖ కఠిన చర్యలు తీసుకుంది. హెచ్-1బీ వీసా ప్రోగ్రామ్ కింద కొత్తగా విదేశీ ఉద్యోగులను స్పాన్సర్ చేయకుండా ఈ కంపెనీలపై నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది.ఆ నాలుగు కంపెనీలు ఇవే...అమెరికా కార్మిక శాఖ అందించిన సమాచారం ప్రకారం... నిబంధనలను ఉల్లంఘించినందుకు గౌరాటెక్ ఎల్ఎల్‌సీ రెనోటెక్ గ్రూప్ ఎల్ఎల్‌సీ సీలోజ్ ఇంక్ షేర్‌వుడ్ అకాడమీ పేరుతో వ్యవహరించే షేర్‌వుడ్ ఎట్ మౌంట్ డోరా ఇంక్ అనే సంస్థలపై నిషేధం విధించారు. నిబంధనలను బట్టి ఒక్కో కంపెనీపై రెండేళ్ల కాలపరిమితితో ఈ ఆంక్షలు అమలులో ఉంటాయి. ఈ నిషేధ కాలంలో ఈ సంస్థలు కొత్తగా ఎలాంటి హెచ్-1బీ పిటిషన్లను దాఖలు చేయడానికి వీలుండదు.ఎందుకు ఈ కఠిన నిర్ణయంఅమెరికా ఇమ్మిగ్రేషన్ చట్టాల ప్రకారం ఈ కంపెనీలను.. ఉద్దేశపూర్వకంగానే వర్గీకరిం చారు.

# ఏపీపై ఎల్‌నినో ఎఫెక్ట్..

## ఈ జిల్లాలలో వర్షాభావ పరిస్థితులు.. సీఎం కీలక ఆదేశాలు



అమరావతి: ఎల్‌నినో కారణంగా దేశవ్యాప్తంగా లోటు వర్షపాతం నమోదవుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు అప్రమత్తమై ముందస్తు చర్యలు తీసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే ఏపీలో ఎల్‌నినో ప్రభావంతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. వచ్చే మూడు నెలలలో ఏపీలో సరాసరి 40 శాతం మేరకు లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఈ సందర్భంగా చర్చించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో గుర్తించిన 122 హై రిస్క్ మండలాలలో పంటలసాగు, రైతులకు అవగాహన కార్యక్ర మాలపై పలు సూచనలు చేశారు.ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా వర్షాలు తక్కువగా కురుస్తున్న సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లోనూ తక్కువ వర్షపాతం నమోదవుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు ముందస్తు చర్యలు చేపడుతున్నాయి. వచ్చే మూడు నెలలు కూడా లోటు వర్షపాతం నమోదు కావొచ్చన్న వాతావరణ శాఖ అంచనాల నడుమ.. ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎల్‌నినో కారణంగా సంభవిస్తున్న పర్యావరణ మార్పులు, వాటి ప్రభావం, తీసుకోవాల్సిన చర్యలు, రైతుల్లో కల్పించాల్సిన అవగాహనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పలు వివరాలను సీఎం దృష్టికి తీసుకువచ్చారు.జూన్ నెల నుంచి నవంబర్ నెల మధ్య 844 మి.మీ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా.. కేవలం 551 మి.మీ వర్షపాతం మాత్రమే నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు చంద్రబాబుకు వివరించారు. ఒక్క జూలై నెలలోనే 69 శాతం మేరకు లోటు వర్షపాతం నమోదైందని.. రాబోయే మూడు నెలలలో సరాసరి 35 శాతం నుంచి 40 శాత మేర లోటు వర్షపాతం నమోదు కావచ్చని అంచనా వేశారు. ఎల్‌నినో కారణంగా వైఎస్సార్ కడప, అన్నమయ్య, కృష్ణా, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాల్లో వర్షాభావ తెలిపారు.

# జలసిరి వి బి జి రామ్ జి పథకంపై 4 గ్రామాల్లో గ్రామసభలు

**- భూగర్భ జలాల పెంపుపై అవగాహన**






**చేగుంట, జూలై 28 మెదక్ టుడే న్యూస్**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలసిరి (వి బి జి రాంజీ )పథకంలో భాగంగా మంగళవారం చేగుంట మండలంలోని వల్లభాపూర్, వడియారం, పెద్ద శివునూర్, కసాన్‌పల్లి గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. భూగర్భ జలాలను పెంచే ఉద్దేశంతో ఇంకుడు గుంత, ఫాం పాండ్, బోర్‌వెల్ రీఛార్జ్, కమ్యూనిటీ సోక్‌పిట్, మ్యాజిక్ డ్రైన్ తదితర పనుల ప్రాముఖ్యతను అధికారులు గ్రామ ప్రజలకు వివరించారు. ఈ గ్రామసభలకు చేగుంట ఎంపీడీఓ శ్రీ టి . చిన్నారెడ్డి ఎంపీఓ ప్రకాష్ ఏపీఓ శ్వేత ఈసీ భాను ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. అయా గ్రామాల సర్పంచ్‌లు, పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఎస్ హెచ్ జి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఈరోజు కసాన్‌పల్లి గ్రామంలో ఒక రైతు పొలంలో ఫాం పాండ్ నిర్మాణానికి కొలతలు వేయడం జరిగింది. అధికారులు మాట్లాడుతూ, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచడమే జలసిరి లక్ష్యమని, ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పొలానికి ఫాం పాండ్ నిర్మిం చుకునేందుకు ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# పొలంపల్లి చెరువుకు నీరు అడ్డుకున్న రైల్వే మట్టిని తొలగించిన సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి





**చేగుంట, జూలై 28మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం పొలంపల్లి గ్రామంలో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వల్లూరు శివారు నుండి వరద నీరు పోటెత్తింది. అయితే గ్రామ శివారులోని తురుకల చెరువు కు వచ్చే నీటి మార్గంలో రైల్వే డబ్లింగ్ పనుల కారణంగా భారీగా మట్టి పేరుకుపోయింది. దీంతో చెరువులోకి నీరు చేరకుండా అడ్డంకి ఏర్పడంతో చుట్టుపక్కల రైతులు ఆందోళన చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి వెంటనే స్పందించారు. రైల్వే కాంట్రాక్టర్ ఫీల్డ్ వర్క్ ఇంజనీర్ వెంకటేష్ తో మాట్లాడి జేసీబీ సహాయంతో మట్టిని తొలగించారు. దీంతో చెరువులో కి వరద నీరు సజావుగా చేరింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఇలాగే భారీ వర్షాలు పడితే రైల్వే అధికారులతో మాట్లాడి గ్రామ రైతుల రక్షణ కోసం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటానని అన్నారు. అవసరమైతే సికింద్రాబాద్ రైల్వే డి ఆర్ యం , మెదక్ ఎంపీ రఘునందన్ రావు దృష్టికి, స్థానిక దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి తో పాటు రైతులు పులిమామిడి నరేందర్ యాట సత్యం, నర్సింలుతదితరులు పాల్గొన్నారు.

# భారత వాయుసేనలో చేరండి

**- గీతం విద్యార్థులకు పిలుపునిచ్చిన ఐఏఎఫ్ అధికారి దీపక్ భరద్వాజ్**





**పటాన్ చెరు, జులై 28:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
భారత వైమానిక దళం (ఐఏఎఫ్)లో అధికారులుగా లేదా అగ్నివీరులుగా చేరి దేశ సేవ చేయాలని గీతం విద్యార్థులను భారత వాయుసేనకు చెందిన మాస్టర్ వారెంట్ ఆఫీసర్ దీపక్ భరద్వాజ్ ప్రోత్సహించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో 'భారత వైమానిక దళ నియామకం: అభివృద్ధి వాహనం -- వృత్తి మార్గదర్శనం' అనే అంశంపై మంగళవారం నిర్వహించిన చర్చాగోష్ఠిలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొన్నారు. ఐఏఎఫ్ సహకారంతో, గీతం ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సాయుధ దళాలలో వృత్తి అవకాశాల గురించి విద్యార్థులలో అవగాహన కల్పించారు. పలువురు వాయుసేన అధికారుల బృందంతో వచ్చిన దీపక్ భరద్వాజ్, విద్యార్థుల ప్రయోజనం కోసం భారత వైమానిక దళ సామర్థ్యాలను ప్రదర్శించే ఒక మొబైల్ ఎగ్జిబిషన్, సిములేషన్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేశారు. సమావేశాన్ని ఉద్దేశించి దీపక్ భరద్వాజ్ మాట్లాడుతూ, యూపీఎస్సీ, ఏఎఫ్ క్యాట్, ఎన్.సీ.సీ. స్పెషల్ ఎంట్రీ ద్వారా పర్మనెంట్ కమిషన్ లేదా షార్ట్ సర్వీస్ కమిషన్ తో ఐఏఎఫ్ లో చేరవచ్చన్నారు. ఒకసారి ప్రవేశ స్థాయి అధికారిగా చేరాక, వైమానిక దళాధిపతి (చీఫ్ ఆఫ్ ది ఎయిర్ స్టాఫ్) పదవి వరకు ఎదగొచ్చని చెప్పారు. అలాగే ఫ్లయింగ్, టెక్నికల్, గ్రౌండ్ డ్యూటీ విభాగాలతో పాటు, ప్రతి విభాగానికి కావలసిన అర్హతా ప్రమాణాలు, అవసరమైన అర్హతల గురించి కూడా ఆయన విపులంగా తెలియజేశారు. అంతే కాకుండా, ఎయిర్ ఫోర్స్ సెలక్షన్ బోర్డు (ఐఎఫ్ఎస్బీ) ప్రక్రియను కూడా ఆయన వివరించారు. ఇందులో రాత పరీక్షలు, వ్యక్తిత్వ మదింపు, మానసిక పరీక్షలు, గ్రూపు టాస్క్ లు, ఇంటర్వ్యూలు, వైద్య పరీక్షలు, ప్రతిభ ఆధారిత ఎంపిక వంటి అంశాలు కూడా ఉంటాయన్నారు. శాస్త్రీయ, పారదర్శకమైన ఎంపిక విధానాన్ని ప్రస్ఫుటీకరిస్తూ, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో, నిబద్ధతతో సిద్ధం కావాలని ఆయన ప్రోత్సహించారు. వైమానిక దళ వృత్తి వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ, దీపక్ భరద్వాజ్ ఆకర్షణీయమైన జీతభత్యాలు, సదుపాయాలతో కూడిన వసతి, సమగ్ర వైద్య సంరక్షణ, విద్యావకాశాలు, సెలవు ప్రయోజనాలు, బీమా సౌకర్యం, సాహస కార్యకలాపాలు, వృత్తిపరమైన అభివృద్ధి గురించి మాట్లాడారు. భారత వైమానిక దళం పరిణామం, జాతీయ భద్రత, సైనిక లాజిస్టిక్స్, మానవతా సహాయం, విపత్తు సహాయం, క్షతగాత్రుల తరలింపులో దాని కీలక పాత్రలతో పాటు 1965, 1971 ఇండో-పాక్ యుద్ధాల సమయంలో దాని సహకారం గురించి కూడా ఒక అవలోకనాన్ని అందించారు. ఐఏఎఫ్ ఆధునిక యుద్ధ విమానాలు, రవాణా విమానాలు, హెలికాప్టర్లు, గగనతల నిఘా వ్యవస్థలను ఆయన విద్యార్థులకు పరిచయం చేశారు. తొలుత, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ వేణు కుమార్ నాతి అతిథులకు స్వాగతించి, సత్కరించగా, కార్యక్రమ నిర్వాహకుడు డాక్టర్ మహమ్మద్ అక్తర్ ఖాన్, ఇంజనీరింగ్ విద్యార్థులకు వృత్తి అవగాహన కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. అధ్యాపక బృందం, విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, ఐఏఎఫ్ అధికారులతో తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కల్యాణోత్సవంలో ఘనంగా పాల్గొన్న పటాన్‌చెరు కాంగ్రెస్ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్‌చెరు, జూలై 28:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి పటాన్‌చెరు నియోజకవర్గం)**
ముత్తంగి డివిజన్ పరిధిలోని ఘణపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. ఈ వేడుకకు పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న కాట శ్రీనివాస్ గౌడ్‌కు గ్రామస్థులు, పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భక్తులనుద్దేశించి కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..“ఘణపూర్ గ్రామ ప్రజలందరికీ శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కల్యాణోత్సవ శుభాకాంక్షలు. అమ్మవారి ఆశీస్సులతో ఈ ప్రాంత ప్రజలందరూ



ఆనందంగా, ఆరోగ్యంగా, సిరిసంపదలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మన సంప్రదాయాలు, ఆచారాలు మన సమాజానికి ఐక్యతను, శాంతిని ప్రసాదిస్తాయి. గ్రామ అభివృద్ధికి, దేవాలయాల సంరక్షణకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుంది. ప్రజలందరికీ మెరుగైన మౌలిక వసతులు కల్పించడంలో, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో మేము నిరంతరం శ్రమిస్తాం. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను పెంపొందిస్తాయి, అని ఆయన



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సుధాకర్ గౌడ్, చంద్ర రెడ్డి, గోపాల్, పార్టీ సీనియర్ నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు మరియు భక్తులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి, భక్తులతో కలిసి అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు.

# చేగుంట పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు - 19 ఏళ్ల చింటూ కోసం గాలింపు



**చేగుంట, (మాసాయిపేట )జూలై 28 మెదక్ టుడే న్యూస్**
మాసాయిపేట మండలం వెనుక తాండ, నడమితాండ గ్రామ పంచాయతీకి చెందిన మాలోత్ చింటూ వయసు 19 సంవత్సరాలు కులము లంబాడి యువకుడు రెండు రోజులుగా కనిపించకుండా పోయాడు. పుట్టు మూగ, చెవిటి మానసిక వైకల్యం కలిగిన చింటూ సోమవారం 27-07-2026 సాయంత్రం 5:00 గంటలకు వెనుక తాండలో ఐడియల్ స్కూల్ బస్సు ఎక్కి పెద్ద శివనూర్ బస్ స్టాప్ వద్ద దిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అక్కడి నుండి ఇంటికి రాలేదు. మంగళవారం నాడు 28-07-2026 చింటూ తండ్రి మాలోత్ కిమ్య కుమారుడు సంగ్య చేగుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై పి. భీక్య నాయక్ కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. పై యువకుడి ఆచూకీ తెలిసినవారు వెంటనే చేగుంట ఎస్సై పి. భీక్య నాయక్ 8712581724 నంబర్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

# బీరంగూడ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలి

**- : అమీన్ పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి**






**అమీన్ పూర్, జూలై 28:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని అమీన్ పూర్, బీరంగూడ డివిజన్ (270, 271) పరిధిలోని పలు కాలనీల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ... అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి జోనల్ కమిషనర్ నారాయణ అమిత్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వందనపురి కాలనీ, ఎస్.ఎన్.ఐ కాలనీ, మారుతి నగర్ తదితర ప్రాంతాల్లో నిలిచిపోయిన సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ పనులను అత్యవసరంగా చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన జోనల్ కమిషనర్‌కు వివరించారు. కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ సదుపాయాలు సరిగా లేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా వర్షాకాలంలో ఈ సమస్య మరింత జఠిలంగా మారి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల అత్యవసర అవసరాలను దృష్టిలో ఉంచుకొని, ఈ అభివృద్ధి పనులకు త్వరగా నిధులు మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని, స్థానిక ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు తాము నిరంతరం శ్రమిస్తామని శశిధర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్ నాయక్, కాలనీ ప్రెసిడెంట్, పలు కాలనీల సొసైటీ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ప్రజలకు నిత్యం ఇబ్బందికరంగా మారిన ఈ సమస్యలను అధికారులు ప్రత్యేక ప్రాధాన్యతగా తీసుకొని త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# నేటి నుంచి విత్తన విక్రయాలు ప్రారంభం

**-ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులు ముందుకు రావాలి: వ్యవసాయ అధికారులు**



**కొల్చారం, జూలై 28, 2026 ( మెదక్ టుడే న్యూస్):**
ఎల్‌నినో పరిస్థితుల కారణంగా ఏర్పడిన వర్షాభావాన్ని దృష్టిలో ఉంచుకుని వరి సాగును తగ్గించి, ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విత్తనాల విక్రయ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ నేపథ్యంలో మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని రంగంపేట్ గ్రామంలో మంగళవారం విత్తన మేళాను నిర్వహించారు. రైతులకు మొక్కజొన్న, కందులు, సజ్జలు, కూరగాయలతో పాటు ఇతర ప్రత్యామ్నాయ పంటల నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ, తక్కువ నీటితో అధిక దిగుబడి ఇచ్చే అరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని ప్రత్యామ్నాయ పంటల సాగును విస్తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి (పేరూ), వ్యవసాయ విస్తరణ అధికారులు (రాజూ) శ్రావంతి, అమృత, వివిధ గ్రామాల సర్పంచులు, సొసైటీ సీఈఓ నవీన్, సొసైటీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

# ఎన్యూమరేషన్ ఫారం తిరిగివ్వని ఓటర్లు – హైదరాబాద్‌లో భారీగా ఓట్ల రద్దు!



**హైదరాబాద్:** రాజధాని హైదరాబాద్‌లో ఓటర్ల సంఖ్య భారీగా తగ్గబోతోందంటే మీరు నమ్ముతారా? కానీ ఇప్పుడు జరిగే వాస్తవం మాత్రం ఇదే. హైదరాబాద్?లో నకిలీ ఓట్లు భారీగా ఉన్నాయి. అదే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు కూడా గతంలో ఇక్కడ ఓటు నమోదు చేసుకున్నారు. దీంతో వారికి సొంత రాష్ట్రంలో సైతం ఓటు ఉంది. ఇలాంటి సమస్యలకు ఓటరు జాబితా సవరణ ప్రక్రియ చెక్? పెట్టేస్తుంది. రెండు రాష్ట్రాల్లో ఓటు ఉంటే 2 ఎన్యూమరేషన్ ఫారాలు ఇస్తున్నారు. కానీ ఓటర్లు తమకు నచ్చిన ఏదైనా ఒక దానిని మాత్రమే ఎంచుకోవాలి.
లేదంటే రెండేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తామని ఎన్నికల అధికారులు ముందు నుంచీ చెబుతూనే ఉన్నారు. అవసరమైతే రెండు చోట్ల ఓటు రద్దు కూడా అవుతుందని హెచ్చరిస్తున్నారు. ఈ లెక్కన అప్రమత్తమైన ఓటర్లు తమ సొంత రాష్ట్రాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. దీని ప్రకారం హైదరాబాద్?లో మహారాష్ట్ర, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల ప్రజలు ఎన్యూమరేషన్? ఫారాలు తీసుకుని వెనక్కి ఇవ్వడం లేదు. ఈ కారణంతో గరిష్ఠంగా హైదరాబాద్‌లోని పలు నియోజకవర్గాల్లో భారీగా ఓట్లు రద్దు కేటగిరీలో చేరనున్నాయి. దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొని ఉంది.పత్రాలు తిరిగివ్వడం లేదు : ఎన్యూమరేషన్ పత్రాలను తీసుకున్న వారు చాలా మంది వాటిని తిరిగి బీఎల్వోలకు ఇవ్వట్లేదు. ఆగస్టు 3 వరకు గడువుందని చాలా మంది ఇంకా నిర్లక్ష్యంగా ఉంటున్నారు. అయితే చివరి తేదీన సర్వర్ సమస్యలు తలెత్తుతాయనే ఉద్దేశంతో ఉద్యోగులు ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌లో వేగం పెంచారు. ఎన్యూమరేషన్ పత్రాలను ఇవ్వని వారి ఓట్లు కూడా ఏఎస్‌డీ జాబితాలోకి వెళ్తున్నాయనే ఆందోళన ప్రస్తుతం వ్యక్తమవుతోంది. అంబర్‌పేటలో అత్యల్పం : హైదరాబాద్ జిల్లా పరిధిలోని అంబర్‌పేటలో ఎన్యూమరేషన్ పత్రాల డిజిటలీకరణ ఇప్పటికే 50 శాతం పూర్తి అయింది. అయితే రద్దు కేటగిరీ ఓట్లు అంబర్‌పేటలో 3 శాతం, కంటోన్మెంట్‌లో 20 శాతంగా ఉండటం గమనార్హం.బీఎల్‌వోల నిర్లక్ష్యమూ : ఓటరు జాబితా సవరణలో పలు నియోజకవర్గాల్లో అధికారులూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ స్వీకరణ, డిజిటలీకరణలో సక్రమంగా విధులు నిర్వర్తించడం లేదు. దీంతో ఇప్పటి వరకు క్యూర్? పరిధిలోని నియోజకవర్గాల్లో 20 శాతం ఓట్లు ఏఎస్‌డీలోకి వెళ్లాయని, మరో వారం రోజుల్లో 40 శాతానికి మించుతుందని స్థానిక యంత్రాంగం అంచనా వేస్తోంది.ఏఎస్‌డీ జాబితాలోకి : ఎన్యూమరేషన్ పత్రాలను తిరిగివ్వని వారితో పాటు ఇల్లు మారిన, మృతి చెందిన (ఏఎస్‌డీ), నియోజకవర్గం మారిన, ఓటర్ల వివరాలను జాబితా నుంచి తీసేస్తారు. అందులో ఎలాంటి సందేహం లేదని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్?ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణణ్ జీహెచ్‌ఎంసీ స్పష్టం చేస్తోంది.హైదరాబాద్ జిల్లాలోఏదైనా అధికారిక ధ్రువీకరణ పత్రం ద్వారా ఓటు హక్కును ఇక్కడే ఉంచుకునే అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు. వివరాలను నింపలేక ఎన్యూమరేషన్ ఫారాన్ని ఇంట్లోనే ఉంచుకుంటే మాత్రం ఓటు కచ్చితంగా రద్దవుతుందనే విషయాన్ని అధికారులు పదే పదే గుర్తుచేస్తున్నారు. ఓటరు నమోదు పత్రాలు నింపేందుకు జీహెచ్?ఎంసీ కేంద్ర కార్యాలయంతో పాటు సర్కిల్ ఆఫీసుల్లో హెల్ప్?లైన్? సెంటర్లు విస్తృతంగా పని చేస్తున్నాయి.

# నేనెక్కడికి పారిపోలేదు.. ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి క్లారిటీ



**హైదరాబాద్:** రాజేంద్రనగర్‌లోని జాతీయ పోలీస్ అకాడమీలో ట్రైనీ ఐపీఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డిపై లైంగిక వేధింపుల కేసు సంచలనంగా మారిన విషయం తెలిసిందే. మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారిణిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో ఉదయ్ కృష్ణారెడ్డికి నోటీసులు జారీ చేసేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. 2 రోజులుగా ఉదయ్ కృష్ణారెడ్డికి పోలీసులు నోటీసులు ఇచ్చేందుకు ప్రయత్నిస్తుండగా.. హైదరాబాద్‌లోని రెండు అడ్రస్‌ల్లోనూ ఉదయ్ కృష్ణారెడ్డి కనిపించడం లేదని వార్తలు వచ్చాయి. పోలీసులు ఉదయ్ కృష్ణారెడ్డి స్టేట్‌మెంట్ రికార్డ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. పరారీలో ఉన్నాడని, ఫోన్ కూడా స్విచాఫ్ వస్తు ందన్న వార్తల నేపథ్య ంలో ఉదయ్ కృష్ణారెడ్డి స్పంది ంచాడుతాను ఎక్కడికీ పారిపోలే దని క్లారిటీ ఇచ్చాడు ఉదయ్ కృష్ణారెడ్డి . మా నానమ్మ అనారోగ్యంతో ఉన్నందుకు సొంతూరు ఊళ్లపాలెం వచ్చాను. న్యాయ, పోలీసు వ్యవస్థల మీద నమ్మకంతోనే విచారణకు హాజరవుతున్నా. నా నిర్దోషిత్వాన్ని నిరూపించుకుంటా. నా శాశ్వత చిరునామా ఊళ్లపాలెంకు ఎటువంటి నోటీసులు రాలేదని స్పష్టం చేశాడు. ఈ వ్యవ హారం కోర్టు పరిధిలో ఉంది కాబట్టి ఎక్కువ మాట్లాడలేనని పేర్కొన్నాడు ఉదయ్ కృష్ణారెడ్డి.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ కోర్సుల ప్రవేశాలు ప్రారంభం



**హనుమకొండ చౌరస్తా, జూలై 28:** డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2026--27 విద్యా సంవత్సరానికి బీఏ, బీకాం, బీఎస్సీ డిగ్రీ కోర్సుల ప్రవేశాలు ప్రారంభమైనట్లు వరంగల్ ప్రాంతీయ సంచాలకులు ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఇంటర్మీడియట్, ఓపెన్ ఇంటర్మీడియట్, 10o2 అర్హత కలిగిన విద్యార్థులతో పాటు రెండేళ్ల పాలిటెక్నిక్, ఐటీఐ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు ప్రవేశాలకు అర్హులని పేర్కొన్నారు.డిగ్రీ ప్రవేశాల కోసం ఆధార్ కార్డు, గూజ, ఇంటర్మీడియట్ మార్కుల జాబితా, కుల ధ్రువీకరణ పత్రం (అవసరమైన వారికి), పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో సమీప ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ప్రవేశాలకు ఆగస్టు 7 చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ప్రవేశ నమోదు పూర్తి చేసి, తాము ఎంపిక చేసుకున్న అధ్యయన కేంద్రంలో సంబంధిత ధ్రువపత్రాల ను సమర్పించాలని వెల్లడించారు. మరిన్ని వివరాల కోసం టోల్‌ఫ్రీ నంబర్ 1800-599-0101, ఫోన్ నంబర్లు 040-23680333, 040-23680444, 040-23680555లను సంప్రదించాలని జ్యోతి కోరారు.

# ఆ విషయంలో రేవంత్ రెడ్డి, కేటీఆర్‌కు అవార్డులు ఇవ్వాలి:



**హైదరాబాద్:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీ పర్యటనపై ఎంపీ ధర్మపురి అరవింద్ స్పందించారు.(మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణను దోచుకున్న ఇద్దరూ ఢిల్లీలో ఉన్నారంటూ వ్యాఖ్యానించారు. కేటీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేయడంలో విజయవంతమయ్యారని విమర్శి ంచారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించడంలో విఫలమవడం వల్ల, తెలంగాణలో ప్రతి సంవత్సరం దాదాపు 20 లక్షల మంది విద్యార్థులు తమ విద్యా భవిష్యత్తుపై అనిశ్చితిని ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెరుగుతున్న ఆర్థిక భారం కారణంగా వందలాది కళాశాలలు కూడా మూసివేతకి సిద్ధంగా ఉన్నాయని ఎంపీ అన్నారు. కాంగ్రెస్‌కు ముందు, బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. అవినీతిలో కూరుకుపోయిన కాళేశ్వరం, మిషన్ భగీరథ వంటి రుణభార ప్రాజెక్టులలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని కుమ్మరించిందని వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా కే-కుటుంబం అపారమైన సంపదను కూడబెట్టిందని ఆరోపించారు. ఇప్పుడు జెన్ జెడ్‌కు మద్దతుగా రేవంత్ రెడ్డి, కేటీఆర్ ఇద్దరూ మొసలి కన్నీళ్లు కార్చుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశంలో అత్యధిక నిరుద్యోగ రేటు ఉన్న రెండు రాష్ట్రాలలో తెలంగాణ ఒకటని ఎంపీ అన్నారు. దాదాపు 13 ఏళ్లుగా ఉద్యోగాల క్యాలెండర్‌ను నిలిపివేసినందుకు రేవంత్ రెడ్డి, కేటీఆర్‌కు అవార్డులు ఇవ్వాలంటూ సెటైర్ విసిరారు. తెలంగాణకు ఇప్పుడు ఆర్థిక క్రమశిక్షణ, స్వచ్ఛమైన పాలన ఉన్న ప్రభుత్వం కావాలన్నారు. అందుకే తెలంగాణ.. బీజేపీకి సిద్ధంగా ఉందని గట్టిగా నమ్ముతున్నట్లు ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు.

# నిండుకుండలా జూరాల ప్రాజెక్టు – ఎగువ నుంచి నీటి విడుదలతో జలకళ



**గద్వాల :** జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు జలకళను సంతరించుకుంది. కర్ణాటకలోని ఆలమట్టి, నారాయణపూర్ ప్రాజె క్టుల నుంచి నీటిని విడుదల చేయడంతో జూరా లలో నీటి మట్టం క్రమంగా పెరుగుతోంది. కృష్ణానదిపైనే ఈ ప్రాజెక్టును నిర్మించారు. జూరాల ప్రాజెక్టు పూర్తి నిల్వ సామర్థ్యం 9.66 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 8.989 టీఎంసీలకు చేరింది. ఎగువ ప్రాజెక్టుల నుంచి జూరాల జలాశయానికి 29,668 వేల క్యూసెక్కుల ప్రవాహం వస్తోందని అధికారులు తెలిపారు. 27,210 వేల క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నట్లు వివరించారు. నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ రిజర్వాయర్లకు ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని ఎత్తిపోస్తున్న ట్లు అధికారులు వెల్లడించారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన బీఆర్?ఎస్? మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు కర్ణాటకలోని గూడూరు ప్రాంతాన్ని సందర్శించిన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలను రాష్ట్ర క్రీడలు, పశుసంవర్ధక శాఖల మంత్రి వాకిటి శ్రీహరి సోమవారం ఒక ప్రకటన విడదల చేసి ఖండించారు. కృష్ణా నది జలాలపై మాట్లాడే హక్కు బీఆర్?ఎస్? పార్టీకి లేదని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి హయాంలో కర్ణాటకలో డ్యాంలు కట్టినప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని మంత్రి నిలదీశారు.బీఆర్?ఎస్ పూర్తిగా నిర్లక్ష్యం చేసింది : ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు పరిధిలోని రైతుల ప్రయోజనాలను గత బీఆర్?ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మంత్రి వాకిటి శ్రీహరి మండిపడ్డారు. భీమా, కృష్ణా నదుల నీటిని నిల్వ చేసి సాగు, తాగునీరు అందించాలనే ఆలోచన కూడా చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్న ఆయన పొరుగు రాష్ట్రమైన కర్ణాటక ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ కృష్ణా, భీమా నదులపై బ్యారేజీ-కమ్-బ్రిడ్జిల నిర్మాణానికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు వివరాలు సిద్ధం చేశామన్నారు. జూరాల ప్రాజెక్టు ముంపు గ్రామాలైన భూత్పూర్, అంకెనపల్లి, దాదంపల్లి, నేడుగం, అనుగొండ ప్రజల సమస్యలను దశాబ్దకాలంగా పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. ప్రస్తుతం ఆ గ్రామాల అభివృద్ధి, పునరావాసం, భూత్పూర్ డ్యాం విస్తరణ వంటి అంశాలపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. పాలమూరు జిల్లా ప్రజల భవిష్యత్తు కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంటే, ప్లకార్డులు పట్టుకుని రాజకీయ డ్రామాలు చేయడం చేస్తే వారిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని వాకిటి పేర్కొన్నారు.సాగర్? ఆయకట్టు రైతుల్లో ఆందో ళన : మరోవైపు నాగార్జునసాగర్ ఆయకట్టు రైతులు జలాశయం వైపు ఆశగా ఎదురు చూ స్తున్నారు. నాగార్జునసాగర్ జలాశయం మొత్తం నీటి మట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 513.10 అడుగులుగా ఉంది. ఇది డెడ్ స్టోరేజ్‌కు దగ్గరలో ఉందని అధికారులు చెబుతున్నారు. సాగర్ జలాశయం మొత్తం నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 136 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. ప్రాజెక్టు ఎగువ నుంచి 900 క్యూసెక్కుల నీరు ఇన్?ఫ్లోగా వస్తుంది. హైదరాబాద్ తాగు నీటి కోసం 900 క్యూసెక్కుల నీటిని ఔట్?ఫ్లోగా విడుదల చేస్తున్నారు. ఎల్?నినో ప్రభావంతో సాగర్ ఆయకట్టు రైతులు పంటలకు సాగు నీరు వస్తుందా రాదా? అనే ఆందోళనలో ఉన్నారు. గత ఏడాది జులై మాసం చివరి నాటికి వర్షాలు అధికంగా కురవడంతో నాగార్జునసాగర్ ఎడమ కాలువకు సాగు నీటిని విడుదల చేశారని గుర్తు చేసుకుంటున్నారు.

# దూరు నుంచి జహీరాబాద్‌కు కొత్త రైల్వే లైన్



**జహీరాబాద్:** తాండూరు సిమెంట్ క్లస్టర్–జహీరాబాద్ మధ్య కొత్త రైల్వే లైన్ కోసం ఎంతో కాలంగా ఎదురుచూస్తున్నారు. తాజాగా దీని ఏర్పాటుకు కీలక ముందడుగు పడనుంది. ఈ రైల్వే లైన్‌కు సంబంధించిన క్షేత్రస్థాయి సర్వే ఇప్పటికే పూర్తయ్యింది. ప్రైవేటు ఏజెన్సీ ఆధ్వర్యంలో సమగ్ర సర్వే చేపట్టారు. సర్వే నివేదిక ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే అధికారుల పరిశీలనలో ఉంది. ఈ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభం కానున్నాయి. ఈ కొత్తలైన్‌తో జహీరాబాద్ వాణిజ్య ముఖచిత్రం కూడా మారనుంది.గేట్ రహిత ప్రయాణం : ఈ రైలు మార్గం అంచనా వ్యయం రూ. 1,350 కోట్ల నుంచి రూ. 1,400 కోట్లుగా సర్వేలో తేల్చారు. ఈ రైల్వే లైన్‌ను సుమారు 70 నుంచి 75 కిలోమీటర్ల మేర నిర్మించనున్నారు. ఎక్కడా ట్రాఫిక్ సమస్యలు లేకుండా భవిష్యత్తులో ఈ మార్గం గుండా రైల్వే క్రాసింగ్ గేట్లు లేకుండా డిజైన్ చేశారు. వాహనాల రాకపోకలు కేవలం అండర్ బ్రిడ్జిలు, ఆర్వోబీల ద్వారానే సాఫీగా సాగేలా ప్రణాళికలు రూపొందించారు.స్టేషన్లు రానున్న ప్రాంతాలివే : ఈ కొత్త లైన్ ద్వారా పలు గ్రామాల్లో రైల్వే స్టేషన్లు ఏర్పాటు కానున్నాయి. ఎందుకంటే ఇది జహీరాబాద్, తాండూరు ప్రాంతాలను నేరుగా కలపనుంది. జహీరాబాద్, కోహీర్ మండలాల పరిధిలో శేఖాపూర్, మల్‌చెల్మ, గొడిగార్‌పల్లి, బడంపేటలో స్టేషన్ రానుంది. అలాగే వికారాబాద్ జిల్లాలో బంట్వారం, పెద్దేముల్, ఇందూరు, తట్టేపల్లి, కరణ్‌కోట, మల్కాపూర్, చల్కటూర్?లో రానుంది. అలాగే కర్ణాటకలోని కుంచవరం ప్రాంతాలను సైతం ఈ రైల్వేలైన్‌కు అనుసంధానం చేయనున్నారు.సరుకు రవాణాకు ఊతంగా : జహీరాబాద్ నుంచి తాండూరుకు రైలులో వెళ్లాలంటే ఇప్పుడు వికారాబాద్? మీదుగా వెళ్తున్నారు. దాదాపు 104 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోంది. అంటే సుమారు 3 గంటల సమయం పడుతోంది. ఈ కొత్త లైన్? రాకతో ప్రయాణ సమయం ఏకంగా గంటన్నర దాకా ఆదా కానుంది. ఒకవేళ రోడ్డు మార్గంలో వెళ్లాలంటే రెండు రాష్ట్రాలు, రెండు జిల్లాల సరిహద్దులు దాటుతూ వెళ్తున్నారు. ఈ రైల్వే లైన్‌తో ఆ ఇబ్బందులు కూడా తొలగిపోనున్నాయి.

# సాగర్ నీటితో చెరువులు నింపాలి



**అనంతగిరి, జూలై 28 :** సాగర్ నీరు ఖమ్మం జిల్లాకు తరలిపోతున్నా జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చోద్యం చూస్తున్నారని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ విమర్శించారు. మంగళవారం అనంతగిరి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాలు ధ్యేయంగా స్వరాష్ట్ర సాధన జరిగిందని, సొంత రాష్ట్రంలో కూడా జిల్లాకు మొండి చేయి చూపి పాలేరుకు జలాలు తరలిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తమ్ దంపతులకు రైతుల గోస కనిపించడం లేదన్నారు. గతంలో కూడా జిల్లాలోని కాల్వ తూములను సీజ్ చేసి ఖమ్మం జిల్లాలకు నీటిని తరలించుకుపోయారని, తర్వాత వరద నీటితో తూముల్లో నీరు పారక కాల్వలకు గండ్లు, చెరువులు తెగిపోయి గ్రామాలు ముంపునకు గురైన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

# మా దగ్గర తీసుకున్న కమీషన్ ఇచ్చేయండి




**హైదరాబాద్:** ఒకే పనికి రెండుసార్లు బిల్లులు చెల్లించిన అధి కారులకు ఇప్పుడు కాంట్రాక్టర్లు ఝలక్ ఇస్తున్నారు. అవినీతి జరిగినట్లు ఆలస్యంగా వెలుగులోకి రావడంతో అడ్డదారిలో వెళ్లిన ప్రజా ధనాన్ని రికవరీ చేయాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్ణయించింది. అయితే రెండో బిల్లులో తీసుకున్న 10 శాతం కమీషన్ డబ్బును అధికారులూ తిరిగివ్వాలని కాంట్రా క్టర్లు పట్టుబడుతున్నారు. అలాగే జీహెచ్‌ఎంసీ అడుగుతున్న వడ్డీ డబ్బును చెల్లించలేమని చెబుతున్నారు.బల్దియా చరిత్రలో మొదటిసారి : కమీషన్, వడ్డీ డబ్బుతో కాంట్రాక్టర్లు రికవరీ ప్రక్రియపై మెలిక పెట్టడంతో శాఖాపరమైన చర్యల పేరుతో ఫైనాన్స్ విభాగం 78 మంది లైసెన్సులను హోల్డ్?లో పెట్టింది. ఆయా కాంట్రాక్టర్లకు ఇకపై జీహెచ్‌ఎంసీ ద్వారా బిల్లుల చెల్లింపు జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంది. జీహెచ్?ఎంసీ చరిత్రలో ఇంత మంది కాంట్రాక్టర్లపై ఒకేసారి చర్యలు తీసుకోవడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.కమిషనర్ లేఖలతో : అనారోగ్యం, తమ పిల్లల వివాహం, ఇతరత్రా అత్యవసర కారణాలు చూపుతూ తమకు వెంటనే బిల్లులు చెల్లించాలని అభ్యర్థిస్తూ కొందరు గుత్తేదారులు జీహెచ్?ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్??కు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. దీంతో కొన్నింటిని కమిషనర్ పరిగణనలోకి తీసుకున్నారు. దీంతో ఆయా గుత్తేదారులకే రెండుసార్లు వర్క్? బిల్లుల చెల్లింపు జరిగింది. దీనికి కారణం కంప్యూటర్ ఆపరేటర్ చేతివాటమేనని తెలుస్తోంది.ఏళ్లకు ఏళ్లుగా ఫైనాన్స్ విభాగంలో పని చేస్తోన్న పొరుగు సేవల సిబ్బంది కమిషనర్ సిఫార్సును సొమ్ము చేసుకున్నాడు. కమిషనర్ సిఫార్సు లేఖ ఆయా కాంట్రాక్టర్ల బిల్లులను వరుస క్రమంలోనూ కొనసాగించారు.

## డీఎస్సీపై బహిరంగ చర్చకు రండి.. వైసీపీ నేతలకు మంత్రి రాంప్రసాద్ రెడ్డి సవాల్



**విశాఖపట్నం, జులై 28:** వైసీపీ నేతలకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సవాల్ విసిరారు. డీఎస్సీపై మంత్రి నారా లోకేశ్ విసిరిన సవాల్‌ను వైసీపీ నేతలకు దమ్ము, ధైర్యం ఉంటే స్వీకరించాలన్నారు. డీఎస్సీపై బహిరంగ చర్చకు రావాలని జగన్, వైసీపీకి ఛాలెంజ్ చేశారు. జగన్, ఆయన టీంకు బుద్ధి లేదని.. ప్రజలకు మంచి చేస్తున్నా కూడా విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. లోకేశ్ విద్యాశాఖ మంత్రి అయ్యాకే.. విద్యారంగంలో సంచలనాత్మక నిర్ణయాలు తీసుకున్నారని.. పెనుమార్పులు వచ్చాయని చెప్పుకొచ్చారు.లోకేశ్‌ను వైసీపీ నేతలు రాజీనామా చేయమనడం విడ్డూరంగా ఉందని మంత్రి అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే 16 వేలకు పైగా టీచర్ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన కుటుంబాలను వైసీపీ నేతలు అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి హయాంలో ప్రభుత్వ, వస్తున్నా యన్నారు. ఏపీ బ్రాండ్‌ను చెడగొట్టేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఇదే పద్ధతిలో వైసీపీ వెళ్తే.. వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి 11 సీట్లు కూడా రావని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## తమ్మినేని సీతారాం తనయుడికి హైకోర్టులో ఎదురుదెబ్బ

**అమరావతి, జులై 28:** ఫోర్జరీ పత్రాలు సృష్టించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయిం చుకున్న కేసులో వైఎస్సార్సీపీ నేత తమ్మినేని సీతారాం కుమారుడు వెంకట శ్రీరామ్ చిరంజీవి నాగ్‌కి హైకోర్టులో చుక్కె దురైంది. ఆయనకు అరెస్ట్ నుంచి రక్షణ కల్పించలేమని కోర్టు స్పష్టం చేసింది. సొంత సొమ్ముతో ప్లాట్లు కొన్నారని నిరూపిం చడంలో ఆయన విఫలమయ్యారని పేర్కొంది. మధ్యంతర ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరిస్తూ ఆయన వేసిన అనుబంధ పిటీషన్‌ను కొట్టివేసింది. కేసులో తమ్మినేని సీతారాం, ఆయన భార్య వాణికి తాత్కాలిక మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బుధవారం విచారణాధికారి ముందు హాజరు కావాలని తమ్మినేని సీతారాంను ఆదేశించింది. హైకోర్టులో ఎదురుదెబ్బ: భూయజమాని బతికి ఉండగానే మరణ ధ్రువీకరణ పత్రం సృష్టించడం, కోట్లు విలువైన భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యవహారంపై నమోదైన కేసులో తమ్మినేని సీతారాం తనయుడు నాగ్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. అరెస్ట్ నుంచి రక్షణ



కల్పించాలని మధ్యంతర ముందస్తు బెయిలివ్వాలని నాగ్ చేసిన అభ్యర్థనను న్యాయస్థానం తోసిపుచ్చింది. ఆయన దాఖలు చేసిన అనుబంధ పిటిషన్‌ను కొట్టేసింది. ఇదే కేసులో ఏ-6గా ఉన్న తమ్మినేని సీతారాం, ఏ-7 గా ఉన్న ఆయన సతీమణి వాణికి తాత్కాలిక మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. తదుపరి విచారణ వరకూ వీరిద్దరినీ అరెస్ట్ చేయొద్దని దర్యాప్తు అధికారికి సూచించింది.మరోవైపు ఈ నెల 29న ఉదయం 10 గంటలకు ఐవో ముందు హాజరుకావాలని తమ్మినేని సీతారాంను ఆదేశించింది. దర్యాప్తు అధికారి కోరినప్పుడు విచారణకు హాజరవుతూనే ఉం డాలని తేల్చిచెప్పింది. దర్యాప్తునకు సహకరించకపోతే మధ్యంతర ముందస్తు బెయిల్ రద్దు చేస్తామని హెచ్చరించింది. వాణి విచారణ విషయంలో చట్ట నిబంధనలను పాటించాలని ఐవోకు సూచించింది. ప్రధాన బెయిల్ పిటిషన్‌పై విచారణ ఆగస్టు 17కి వాయిదా వేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని పోలీసులను ఆదేశించి ంది. హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వై.లక్ష్మణరావు ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులిచ్చారు.సివిల్ దావా: తన స్థలాన్ని ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మించారని కట్టా జయకిశోర్ అనే వ్యక్తి రెండున్నరేళ్ల కిందటే నాగ్‌పై సివిల్ కోర్టులో దావా వేశారని న్యాయమూర్తి తెలిపారు. ఆ స్థలాన్ని తిరిగి తనకు అప్పగించాలని కోరినట్లు వెల్లడించారు. ఈ దావాలో తమ్మినేని సీతారాం, ఆయన సతీమణి వాణిని ప్రతివాదులుగా పేర్కొనలేదన్నారు. సీతారాం, ఆయన భార్య స్థలం కొనుగోలు చేస్తున్నట్లు దస్తావేజులు రాయించుకోలేదని తెలిపారు. సేల్ డీడ్‌లో వారిద్దరూ సాక్షులు కాదన్నారు. జయకిశోర్ తాజాగా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో సివిల్ దావా వేసినట్లు, అది పెండింగ్‌లో ఉన్నట్లు వెల్లడించకుండా గోప్యంగా ఉంచారని చెప్పారు. దావా వేసిన రెండున్నరేళ్ల తర్వాత తాజాగా ఇచ్చిన ఫిర్యాదులోనూ సీతారాం, ఆయన భార్య పాత్రల గురించి స్పష్టంగా పేర్కొనలేదని గుర్తుచేశారు.వారిరువురి వ్యక్తిగత స్వేచ్ఛ, వారిపై ఆరోపణలు, నిష్పాక్షిక దర్యాప్తు మధ్య సమతుల్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో వారిద్దరిని అరెస్ట్ చేయవద్దని పోలీసులను ఆదేశిస్తున్నట్లు న్యాయమూర్తి పేర్కొన్నారు. రజని అనే మహిళ నుంచి మూడు ప్లాట్లు కొనుగోలు చేసినందుకు సొమ్ము చెల్లించినట్లు ప్రాథమిక ఆధారాలను కోర్టు ముందు ఉంచడంలో వెంకట శ్రీరామ్ చిరంజీవి నాగ్ విఫలమయ్యారని న్యాయమూర్తి వ్యా ఖ్యానించారు. కేసులో ఆయనపై ఆరోపణలు తీవ్ర మైనవిగా ఉన్నాయని ఈ నేపథ్యంలో అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలనే అభ్యర్థనను తిరస్కరిస్తున్నట్లు న్యాయమూర్తి పేర్కొన్నారు.

## '2029లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పోటీ చేస్తాయన్నాను.

**అమరావతి, జులై 28:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం 'అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావిస్తోందన్నారు మంత్రి నారా లోకేష్ . ఈ రెండేళ్లలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకొచ్చామన్నారు. కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గంలో పర్యటించిన లోకేష్.. 'రెండేళ్ల నమ్మకం- అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం టీడీపీ కార్యకర్తలతో సమావేశంలో ఓ ఆసక్తికర విషయాన్ని చెప్పారు మంత్రి లోకేష్. ఇటీవల ఢిల్లీలో జాతీయ మీడియాతో మాట్లాడిన సమయంలో తాను చేసిన వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు చెప్పుకొచ్చారు. 2029 ఎన్నికల్లోనూ టటీడీపీ, జనసేన, బీజేపీ కలిసే పోటీ చేస్తాయని తాను జాతీయ మీడియాతో చెప్పానని.. వెంటనే జనసేనాని పవనన్న ఫోన్ చేసి 2029 ఎన్నికలను ప్రస్తావించావేంటి? అంటూ తనను ప్రశ్నించినట్లు టీడీపీ కార్యకర్తలతో చెప్పుకొచ్చారు. ఈసారి చెప్పేటప్పుడు.. ఏపీలో 15 ఏళ్లపాటు కూటమి బంధం కొనసాగుతుందని చెప్పమని తనపై కోప్పడ్డారని లోకేష్ గతంలో జరిగిన విషయాన్ని



గుర్తు చేసుకున్నారు.కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా డీఎస్సీ నిర్వహిస్తే.. వైఎస్సా ర్‌సీపీ ఆరోపణలు చేయడం దారుణమన్నారు. ఈ ఆరోపణలపై జగన్‌తో చర్చించేందుకు తాను సిద్ధమని లోకేష్ సవాల్ చేశారు.మెగా డీఎస్సీ విషయంలో జగన్ బహిరంగ చర్చకు రావాలన్నారు లోకేష్. టైమ్, డేట్ నువ్వే ఫిక్స్ చేస్తే తాను ఒక్కడినే వస్తానన్నారు. తాము పారిపోయే టైప్ కాదు.. అలాగే వైఎస్సార్‌సీపీ హయాంలో జరిగిన మద్యం, భూకుంభకో ణాలపైనా జగన్ బహిరంగ చర్చకు రావాలని ఛాలెంజ్ చేశారు. జగన్ ప్రభుత్వంలో ఒక్క టీచర్ పోస్ట్ కూడా భర్తీ చేయలేదని.. పైగా కూటమి ప్రభుత్వం డీఎస్సీ ఇస్తే 150 కేసులు వేసి జగన్ అండ్ కో అడ్డుకోవాలని చూసి ందన్నారు. జగన్ కొంతకాలంగా క్రెడిట్ చోరీ డిజార్డర్ (సీసీడీ) అనే వ్యాధితో బాధప డుతున్నారని ఎద్దేవా చేశారు. కూటమి రాష్ట్రా నికి తీసుకొచ్చిన పరిశ్రమలు, కంపెనీలను తానే తెచ్చానని చెప్పుకోవడం ఈ జబ్బు లక్షణమని సెటైర్లు పేల్చారు.టీడీపీ కార్యకర్తలకు, కుటుం బాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు లోకేష్ చెప్పుకొచ్చారు. అందుకే మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో యూనిట్, బూత్ ఇన్‌ఛార్జులకు రక్తపరీక్షలు చేశామని.. వారిలో 75 శాతం మందికి బీపీ, షుగర్, కొలెస్ట్రాల్ ఉన్నట్లు తేలిందన్నారు. అందుకే ప్రతి నియోజకవర్గంలో టీడీపీ నేతలకు వైద్య పరీక్షలు చేయించి.. ఉచితంగా మందులు అందించే కార్యక్రమం చేపడతాము అన్నారు. స్థానిక ంగా కేడర్ పనిచేయాలని.. కూటమి ప్రభుత్వ విజయాలను ఇంటింటికీ వెళ్లి తెలియజేయాలని దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజాప్రభుత్వం పెద్దఎత్తున అమలు చేస్తోందన్నారు.

## 29 వేల రేషన్ దుకాణాలు మరింత బలోపేతం:



**ఢిల్లీ, జులై 28:** ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖలో చేపడుతున్న సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం ప్రశంసించిందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కాకినాడలో ప్రజా పంపిణీ వ్యవస్థ(పీడీఎస్)లో స్టీమ్ రైస్ పైలట్ ప్రాజెక్టును ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. అదనంగా 20 వేల మెట్రిక్ టన్నుల పార్బాయిల్డ్ ధాన్యం సేకరణకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. రేషన్ దుకాణాల ద్వారా 'మీ మార్ట్' కాన్సెప్ట్‌ను అమలు చేయనున్నట్లు తెలిపారు. రైతు బజార్లలో తక్కువ ధరలకు నాణ్యమైన బియ్యాన్ని విక్రయించే కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు.ఏపీ వ్యాప్తంగా స్వర్ణ వెరైటీ బియ్యాన్ని కిలో రూ.40కు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. రేషన్ కార్డుదారులకు 500 గ్రాముల కందిపప్పు అందించే ప్రతిపాదనను కూడా పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. పౌరసరఫరాల శాఖకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ.281 కోట్ల నిధుల విడుదలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ధాన్యం ట్రాకింగ్‌కు ఆర్ఎఫ్ఐడీ టెక్నాలజీనిరాష్ట్రంలోని 29 వేల రేషన్ దుకాణాలను మరింత బలోపేతం చేస్తామన్నారు. రాష్ట్రంలో బియ్యం ధరల స్థిరీకరణపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. మిల్లర్లతో చర్చలు జరిపామని, ప్రస్తుతం కిలో రైస్ ధర రూ.52 వద్ద ఉండేలా నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణ వెరైటీ రైస్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## కృష్ణా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. తిరుమల విద్యాసంస్థల చైర్మన్ సోదరుడు మృతి



**కృష్ణా జిల్లా:** బాపులపాడు మండలం బొమ్మలూరు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై ఆగివున్న లారీని ఓ కారు వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మరణించగా.. అతని భార్య తీవ్రంగా గాయపడింది.ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహు టిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుడిని రాజమహేంద్రవరం పట్టణానికి చెందిన తిరుమల విద్యాసంస్థల చైర్మన్ తిరుమలరావు సోదరుడు నున్నా సురేశ్‌గా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. గాయపడిన అతని భార్యను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.ఈ యాక్సిడెంట్‌పై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నున్నా సురేశ్ దంపతులు విజయవాడ నుంచి రాజమహేంద్రవరం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు.

## అవకాశాలు సద్వినియోగం చేసుకోండి.. యువతకు నారా భువనేశ్వరి పిలుపు

**చిత్తూరు, జులై 28:** అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని యువతకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి స్పష్టం చేశారు. వివేకవంతమైన ఆలోచనలతో నిర్ణయాలు తీసుకోవాలని వారికి సూచించారు. కుప్పం పర్యటనలో భాగంగా రెండో రోజు మంగళవారం స్థానిక పీఈఎస్ వైద్య కళాశాల ఆడిటోరియంలో విద్యార్థులతో నారా భువనేశ్వరి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల క్రీడలను వీక్షించారు. అలాగే క్విజ్ పోటీలో పలు ప్రశ్నలను విద్యార్థులను ఆమె అడిగారు. అనంతరం నారా భువనేశ్వరి మాట్లాడుతూ.. విద్యార్థులతో కలిసి క్విజ్ పోటీ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. కుటుంబం ఇబ్బందుల్లో ఉంటే తల్లిదండ్రులకు పిల్లలు అండగా నిలవాలని సూచించారు. మంచి వ్యక్తులతో స్నేహం మన ఉన్నతికి దోహదపడుతుందని తెలిపారు. తన మనవడు దేవాన్ష్ పుస్తకాలు బాగా చదువుతాడని.. టీవీ, మొబైల్‌కి దూరంగా ఉంటాడని గుర్తు చేసుకున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులకు



అత్యుత్తమ విద్యను అందిస్తున్నాయని వివరించారు. విద్యార్థుల చదువుకు చేయూత అందించేందుకు మన ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో ఒక్కో బిడ్డకు రూ.15,000 ఆర్థిక సాయాన్ని అందిస్తోందని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషితో ప్రైవేటు నుంచి 1.06 లక్షల మంది విద్యార్థులు మళ్లీ ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని సోదాహరణగా వివరించారు.మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని యువతకు నారా భువనేశ్వరి సూచించారు. డ్రగ్స్‌తో జీవితాలు నాశనమవుతాయని.. వ్యస నాల నుంచి బయటపడటం చాలా కష్టమని అన్నారు. పరీక్షల్లో విఫలమవడం జీవితానికి ముగింపు కాదని పేర్కొన్నారు. ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని సూచించారు. అలాంటి చర్యల వల్ల కన్నతల్లిదండ్రులు కుంగిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలని.. వారి రుణం ఎప్పటికీ తీర్చుకోలేమన్నారు.గురువులు మార్గద ర్శకులని.. వారిని గౌరవించాలని విద్యార్థులకు నారా భువనేశ్వరి సూచించారు. జాతిపిత మహాత్మాగాంధీ, ప్రధాని నరేంద్రమోదీ వంటి వారి నుంచి స్ఫూర్తి పొందాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. మహాత్మునిలా సమాజానికి సేవ చేసే గుణం అలవరుచు కోవాలని విద్యార్థులతో అన్నారు. యువత చేతిలోనే మన దేశ భవిష్యత్ ఉందని గుర్తు చేశారు. మీరంతా ఎంచుకున్న రంగంలో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వారికి సూచించారు.లక్ష్యంతో ముందుకెళ్తే టీచర్, ఇంజినీర్, డాక్టర్, బిజినెస్ మ్యాన్, పోలీస్, ఐఏఎస్, ఐపీఎస్ ఏదైనా సాధించవచ్చని విద్యార్థులకు స్పష్టం చేశారు. దేశ రక్షణలో పోలీసుల సేవలు అమూల్యమైన వని అభివర్ణించారు. క్రమశిక్షణతో జీవిస్తే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని విద్యార్థులతో నారా భువనేశ్వరి పేర్కొన్నారు.


## నత్తనడకన ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్ - అధికారుల నిర్లక్ష్యంతో ముందుకు సాగని పనులు

**ఎన్టీఆర్‌జిల్లా:** రాష్ట్రంలో వేలాది మంది ఎదురుచూస్తున్న ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్‌ల పనులు ఇప్పటికీ నత్త నడకనే సాగుతున్నాయి. పనులు పూర్తయితే దాదాపు 8 వేల ప్లాట్లు అందుబాటులోకి వస్తా యి. ప్రభుత్వానికి 13 వందల కోట్లకు పైగా ఆదాయం వచ్చే అవకాశం ఉన్నా అధికారుల నిర్లక్ష్యంతో పనులు ముందుకు సాగడం లేదు. రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల పనులు పెండింగ్‌లోనే ఉన్నాయి.మౌలిక సదుపాయాల కల్పనలో తీవ్ర జాప్యం: రాష్ట్రంలోని 9 నగరాల్లో అభివృద్ధి చేస్తు న్న ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్ లేఔట్ల పరిస్థితి ఇంకా అసంపూర్తిగానే ఉంది. గత ప్రభుత్వ హయాంలో స్మార్ట్ టౌన్‌షిప్‌ల పేరుతో ప్రార ంభించిన



ఈ ప్రాజెక్టులను ప్రస్తుత ప్రభుత్వం ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్‌లుగా పేరు మార్చి పూర్తి చేయాలని నిర్ణయించింది. అయితే 32 లేఔట్లలో చాలా చోట్ల పనులు మధ్యలోనే నిలిచి పోయాయి. కొన్ని లేఔట్లలో 85 నుంచి 90 శాతం పనులు పూర్తయినా, మరికొన్ని చోట్ల 20 శాతం కూడా పూర్తి కాలేదు.రోడ్లు, తాగునీరు, మురుగునీటి పారుదల, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల పనులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. ఈ లేఔట్ల అభివృద్ధి పూర్తయితే మొత్తం 7 వేల 949 ప్లాట్లు అందుబాటులోకి వస్తాయి. ఇప్పటికే నిర్ణయించిన ధరల ప్రకారం విక్రయించినా ప్రభుత్వానికి సుమారు 13 వందల 37 కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. మొత్తం 12 వందల 99 ఎకరాల్లో 13 వేల 114 ప్లాట్లను అభివృద్ధి చేయా లని ప్రణాళిక రూపొందించగా ఇప్పటివరకు పూర్తిగా చెల్లింపులు చేసిన లబ్ధిదారులకు 5 వేల 163 ప్లాట్లు మాత్రమే కేటాయించారు.అధికారుల నిర్లక్ష్యంతో ముందుకు సాగని పనులు: అసంపూర్తిగా ఉన్న మౌలిక సదుపాయాల పనులను పూర్తి చేయడానికి సుమారు 500 కోట్ల నిధులు అవసరమని అధికారులు అంచనా వేస్తున్నారు. విశాఖ, తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థల వద్ద నిధుల కొరత లేకపోయినా పనుల్లో ఆశించిన పురోగతి కనిపించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఇక గతంలో దరఖాస్తు చేసి డబ్బులు చెల్లించని వారి పేర్లను జాబితాల నుంచి తొలగించి ఖాళీ అయ్యే ప్లాట్లను ప్రస్తుత మార్కెట్ విలువ ఆధారంగా వేలం వేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. అయితే లేఔట్లలో మౌలిక సదుపాయాల పనులు పూర్తి కాకపోవడంతో ఆ ప్రతిపాదన కూడా ఇంకా అమల్లోకి రాలేదు.

## బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం



**అమరావతి, జులై 28** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్ర వాయుగుండంగా బలపడింది.. ప్రస్తుతం ఉత్తరం వైపు పయనిస్తూ ఒడిశాలోని బాలాసోర్, పశ్చిమ బెంగాల్‌లోని హల్దియా మధ్య కేంద్రీకృతమై ఉంది. ఇవాళ హల్దియాకు సమీపంలో తీరం దాటనున్నట్లు వాతావరణ శాఖ అంచనా వేసింది. వాయుగుండం తీరం దాటనుండటంతో కళింగపట్నం నుంచి కాకినాడ వరకు ఉన్న ఓడరేవుల్లో మూడో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. కోస్తాలోని ఓడరేవుల్లో ఒకటో నంబరు హెచ్చరికను జారీ చేశారు. ఈ వాయుగుండం ప్రభావంతో నేడు ఉత్తరాంధ్రలోని పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాలు.. కోస్తా ప్రాంతంలోని పోలవరం, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందంటున్నారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం.. కోస్తాలోని బాపట్ల.. రాయలసీమలోని తిరుపతి, శ్రీసత్యసాయి జిల్లాల్లో చెదురుమదురుగా తేలికపాటి వానలు పడతాయంటున్నారు. అలాగే మత్స్యకారులు బుధవారం వరకు సముద్రంలో వేటకు వెళ్లొద్దని సూచిస్తున్నారు. అలాగే ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు వీచే సమయంలో చెట్లు, హోర్డింగ్స్, విద్యుత్ స్తంభాల కింద నిలబడకూడదని సూచించారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..